నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
గురువారం 15-8-2024 పేజీలు 4
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



# ఎవరికివారే జనసేన తీరే..!

- ఎదుగుబొదుగులేని గాజు గ్లాసు పార్టీ
- ఏళ్లతరబడి ఎక్కడి గొంగళి అక్కడే
- సంస్థాగత నిర్మాణం చేపట్టని ఫలితం
- నాయకత్వ లేమితో కేడర్ అవస్థలు

విజయనగరం బ్యూరో, ఆగస్టు 14, మేజర్ న్యూస్:

అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని చందంగా ఉంది జిల్లాలో జనసేన పార్టీ తీరు. పార్టీఅన్నా అధినేత పవన్ కల్యాణ్ అన్నా ప్రాణమిచ్చేటంతటి అశేష వీరాభిమానులు, జనసైనికులు, వీర మహిళలు ఊరూవాడా ఉన్నా సంస్థాగత నిర్మాణం జరగక ఎక్కడ వేసిన గొంగళి మాదిరిగా ఏళ్లతరబడి ఎదుగూబొదుగూ లేకపోవడంతో, ఉన్న కొద్దిమంది కూడా ఎవరికివారే యమునా తీరే మాదిరిగా వ్యవహరిస్తుండడంతో పార్టీ పరిస్థితి గందరగోళంగా తయారైంది. గ్రామంనుంచి జిల్లాస్థాయి వరకు ఇదే దుస్థితి నెలకొనడం కేడర్‌ను ఆవేదనకు గురిచేస్తోంది. గ్రామాల్లోని కార్యకర్తలందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి, తటస్థులను ఆకర్షించి, ఇతర పార్టీల నుంచి చేరేందుకు ఆసక్తి చూపేవారిని కలుపుకొని, వారిలో కొందరితో బూత్ లెవెల్, విలేజ్ లెవెల్ కమిటీలను ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో టీడీపీ, వైసీపీకి ప్రత్యామ్నాయ శక్తిగా గుర్తింపు సాధించి, ఇదే ఫార్ములా అన్నిగ్రామాల్లో అమలుచేసి, ఆ తర్వాత మండల స్థాయి, నియోజకవర్గ స్థాయిపై దృష్టిసారించి, ఏకాభిప్రాయంతో ఆయా స్థాయిల్లో కమిటీలు నియమించి, చివరిగా జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకొని, రాష్ట్రస్థాయి కమిటీలో స్థానం పొంది మొత్తంగా, జిల్లాలో పార్టీని బలోపేతంచేసుకొని బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాల్సిన బాధ్యతను ఆపార్టీ నాయకులు విస్మరిస్తున్న ఫలితమే జిల్లాలో పార్టీ పరిస్థితి కునారిల్లేందుకు కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. జనసేన పార్టీ.. వాపును బలంగా మిగతా 2లో







# పంద్రాగస్టు వేడుకలకు విశాఖ ముస్తాబు

## ముఖ్య అతిధిగా మంత్రి అనగాని సత్యప్రసాద్ -పోలీస్ బ్యారెక్స్‌లో భారీ ఏర్పాట్లు చేసిన యంత్రాంగం

విశాఖపట్నం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్ :

పంద్రాగస్టు వేడుకలకు విశాఖ ముస్తాబయ్యింది. జాతీయ సంస్థల కార్యాలయాలన్నీ మువ్వన్నెల జెండాలతో రెపరెపలాడున్నాయి. విశాఖ వేదికగా జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధిగా మంత్రి అనగాని సత్య ప్రసాద్ జాతీయ జెండాను ఎగుర వేయనున్నారు. పోలీస్ బ్యారెక్స్‌లో జరిగే ఈ వేడుకల కోసం జిల్లా యంత్రాగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఊరూవాడ జాతీయ జెండా రెపరెపలాడింది. నగర వ్యాప్తంగా ఉన్న కేంద్ర రాష్ట్ర పభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థలన్నీ కూడా ఈ వేడుకలు కోసం సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. జిల్లాలో అన్ని పాఠశాలల్లోనూ పిల్లలు పాఠశాలలకు చేరుకుని దేశ భక్తితో నిరంతరం జెండా వందనం పాటలు, నృత్యాలు ప్రాక్టీస్ చేస్తున్నారు. ఎగరాలి ఎగరాలి జాతీయ జెండా అంటూ పిల్లల పాడే పాటలకు జాతీయ జెండా కూడా రెపరెపలాడుతోంది. జెండా వందనానికి వచ్చే వారంతా కూడా తన చిన్నతనాన్ని గుర్తు చేసుకుంటున్నారు. నగరంలోని పోలీస్ బ్యారెక్స్‌తో పాటు రైల్వే మైదానం, తూర్పు నావికా దళం, స్టీల్‌ప్లాంట్, హిందుస్తాన్ షిప్ యార్డు, భెల్, విశాఖ పోర్టు ట్రస్టు, డ్రెడ్జింగ్ కార్పోరేషన్, డాక్‌యార్డు, కష్టమ్స్, వంటి సంస్థల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. నగరంలోని పోలీస్ పెరేడ్ మైదానం కాషాయిమయం అయింది. నగరమంతా మువ్వన్నెల విద్యుత్ కాంతులతో అలంకరించారు. అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాల్లోనూ జెండా వందనం చేసేందుకు ఆయా పార్టీల నేతలు ఏర్పాట్లు చేశారు. విశాఖలో దాదాపు 200కు పైగా కేంద్ర, రాష్ట్ర సంస్థల్లో జెండా వందనం జరుగనుంది.




## సంపత్ వినాయగర్‌ను దర్శించుకున్న హోం మంత్రి అనిత



విశాఖపట్నం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్ :

నగరంలోని ఆశీలుమెట్ట సమీపంలో వున్న సంపత్ వినాయగర్ ఆలయంలో గురువారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత స్వామిని దర్శించుకున్నారు. తొలుత ఆలయ ఈఏ కె.శిరీష, అర్చకులు.. అనితకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనితకు స్వామి చిత్రపటం, వస్త్రం, ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ, సంపత్ వినాయక స్వామిని దర్శించుకొని వెళ్ళడం ఆనవాయితి అని పేర్కొన్నారు. ఈ నేపధ్యంలోనే స్వామిని దర్శించుకున్నట్టు ఆమె వివరించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే.. సీఎం చంద్రబాబునాయుడే చేయగలరన్నారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగా శాంతి భద్రతలు విషయములో ఎవరు ఉసుగొలిపిన, ఉపక్రమించిన వదిలే ప్రసక్తే లేదని, చట్ట రీత్యా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జీ.గోవిందరెడ్డి పాల్గొన్నారు.

## దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా లక్ష్యం

### అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్



అనకాపల్లి ప్రతినిధి ఆగస్టు 14 మేజర్‌న్యూస్

77వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగాదినోత్సవం సందర్భంగా గురువారం ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరేయాలని ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ క్యాంపు కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం అనకాపల్లి పట్టణం నాలుగు రోడ్ల జంక్షన్ దగ్గర ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, గౌతమబుద్ద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కూటమి నాయకులు భారత్ మాతాకి జై అంటూ జాతీయ జెండాలతో నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీను ప్రారంభించారు. బైక్ ర్యాలీలోమిగతా 2లో







# ఐఐఎం తాగునీటి పైప్ లైన్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## పనుల పురోగతిపై సమీక్షించి అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్



గంభీరంలో ఏర్పాటు చేస్తున్న ఐఐఎం ఇనిస్టిట్యూట్ తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టిన భూగర్భ పైప్ లైన్ల పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులను పూర్తి చేసి తాగునీటిని అందించాలని సూచించారు. ఐఐఎం ఇనిస్టిట్యూట్ కాన్ఫరెన్స్ హాలులో ఈ మేరకు బుధవారం ఉదయం ఆర్.డబ్ల్యు.ఎస్., ఐఐఎం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గోస్తనీ నదిలో బోని నుంచి 12.5 కి.మీ. మేర పైప్ లైన్ ఏర్పాటు చేసి ఐఐఎంకు తాగునీటి సరఫరా చేయాల్సి ఉందని ఇప్పటి వరకు 6 కి.మీ. మేర పనులు పూర్తయ్యాయని ఆర్.డబ్ల్యు.ఎస్.ఎస్.ఈ. తెలి పారు. నేషనల్ హైవే, ఆర్ అండ్ బి విభాగం నుంచి క్లియరెన్స్ వచ్చాక మిగిలిన పనులను పూర్తి చేస్తామని కలెక్టర్ కు చెప్పారు. ఇప్పటి వరకు జరిగిన పనుల పురోగతిని వివరించారు. ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. కృష్ణారెడ్డి, ఈఈ ఆర్.వి.ఎస్. చౌదరి, ఐఐఎం అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## మహనీయుల బాటలో పయనిద్దాం.. భావితరాలకు స్ఫూర్తిగా నిలుద్దాం



హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్ 2లో






## జర్నలిస్ట్ అప్పయ్య పంతులు సంతాప సభలి



**టెక్కలి, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** టెక్కలికి చెందిన తొలితరం సీనియర్ జర్నలిస్ట్ పి.అప్పయ్య పంతులు ఇటీవల కాలంలో మృతిచెందిన విషయం విదితమే. ఈ మేరకు బుధవారం టెక్కలి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయన సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ..అప్పయ్య పంతులు ప్రస్థానాన్ని వివరించారు. అనంతరం ఆయన చిత్రపటానికి టెక్కలి ప్రెస్ క్లబ్ లో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు,అధ్యక్షుడు గునా మీనా కుమార, జనసేన ఇన్చార్జ్ కణితి కిరణ్, కోత మధు, సిపిఎం నాయకులు,టిడిపి నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## 360 అడుగుల మువ్వల జెండాతో ర్యాలీ



**టెక్కలి, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** ఈరోజు అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ టెక్కలి నగర శాఖ ఆధ్వర్యంలో 360 అడుగుల మువ్వల జెండా తో ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి విభాగ్ సంఘటన కార్యదర్శి పెంచలయ్య గారు మాట్లాడుతూ దేశంలో విద్యార్థిని విద్యార్థులు మరియు సమాజంలో ప్రతి ఒక్కరు కూడా 78వ సంవత్సరం వేడుకలు భాగస్వాములై అందరు సంఘటితంగా ఉండి ఈ దేశం పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు ఉండాలని మన సాంప్రదాయ పండుగలు మనం ఎలా జరుపుకుంటున్నాము అలాగే స్వతంత్ర దినోత్సవ వేడుకలు కూడా సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు జరుపుకొని మన దేశం యొక్క గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు సాటి చెప్పాలని విద్యార్థిని విద్యార్థులకు మరియు సమాజంలోని వ్యక్తులందరికీ టెక్కలి నగరసేక నుండి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోన్ని మురళి , మదన్, కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు,అరవింద్, టెక్కలి కన్వీనర్ విశ్వనాథ్, చరణ్ భరత్ , విద్యార్థులు పాల్గొన్నారు...

## పంచాయతీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి



**పూసపాటిరేగ, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీలను ఆహ్లాదకరంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జిల్లా పంచాయతీ అధికారి ఎల్ వి ఎన్ శ్రీధర్‌రాజా అన్నారు. మండలానికి చెందిన గ్రామ పంచాయతీల శిక్షణా కార్యక్రమం మూడో రోజు అయిన బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించగా కార్యక్రమాన్ని డిపిఓ శ్రీధర్ రాజా ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులను ఉద్దేశించి డిపిఓ శ్రీధర్ రాజా మాట్లాడుతూ పంచాయతీల్లో ఉన్న గ్రామాలను ఆహ్లాదకరంగా, ఆరోగ్యకరంగా ఉండేలా ప్రతి పంచాయతీ సర్పంచ్ బాధ్యత తీసుకోవాలన్నారు. కాలానుగున వ్యాధులు రాకుండా గ్రామాల్లో సురక్ష జలాలను వినియోగించేలా రక్షిత మంచినీటి పథక ట్యాంకుల్లో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ వేసి శుద్ధి చేయాలన్నారు. అలాగే కాలువల్లో అపరశుభ్రత లేకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులపై గ్రామాల్లో అవగాహన కల్పించడంతోపాటు నీటి నిల్వలో పేరుకుపోకుండా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహించాలని ఈ సందర్భంగా డిపిఓ శ్రీధర్ రాజా సర్పంచులకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం పలువురు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పలు సమస్యలను డిపిఓ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం రాధిక, మండల పంచాయతీ విస్తరణ అధికారి డి శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

## తన భూమిని తన ఆధీనంలో ఉండేలా చర్యలు తీసుకోవాలి



**పూసపాటిరేగ, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** మండలంలోని కృష్ణాపురం రెవిన్యూ పరిధిలో ఉన్న సర్వే నెంబరు 25 -2 లో 16 సెంట్లు జరాయితి భూమి తన ఆధీనంలో ఉన్నప్పటికీ మాధవరావు అనే వ్యక్తి తన భూమిని ఆక్రమించు కునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారంటూ తనకు న్యాయం చేయాలంటూ తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఉపత్యాసిల్దార్ లావణ్య కు కోనేటి కృష్ణ బుధవారం ఫిర్యాదు చేశారు. తాను రణస్థలం మండలం కొవ్వాడ గ్రామానికి చెందినప్పటికీ తన కొనుగోలు చేసిన భూమిలో తనకు అన్ని హక్కులు ఉన్నప్పటికీ ఆ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకునేందుకు కొంతమంది బడా నాయకుల అండతో భూమి తనదంటూ బెదిరింపులు చేస్తున్నాడు అంటూ మాధవరావు అనే వ్యక్తిపై కృష్ణ ఫిర్యాదు చేశారు. ఆ భూమికి సంబంధించిన డాక్యుమెంట్లతో పాటు 1బి, అడంగల్, పాస్ పుస్తకాలను కూడా ఉన్న విషయాన్ని ఉప తాసిల్దారు దృష్టికి తీసుకువెళ్లారు. దీనితో ఒక తాసిల్దార్ కల్పించుకొని వివాదాస్పదమైన ఈ భూమిని పరిశీలించేందుకు మండల ఆర్ ఐ, సర్వేర్లను పంపి ఆ భూమి పై తగు నిర్ధారణ చేసి చర్యలు తీసుకుంటామంటూ హామీ ఇవ్వడంతో ఫిర్యాదారుడు కృష్ణ సంతృప్తి వ్యక్తం చేశారు.

## వ్యవసాయ గట్లు పై కంది విత్తనాలు జల్లండి



**సీతంపేట, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** గట్లు పై కంది విత్తనాలు అందించటం జరిగింది.కు డ్డపల్లిలో బుధవారం పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ రత్న కుమారి మాట్లాడుతూ వరిలో పాటించవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యలు, నారు లో కొనలు కత్తిరించడం, సరి అయిన మొక్కల సాంద్రత గురించి, నానో యూరియా, నానో డి ఏపి వాడకం గురించి, ఏడిఏ రత్నకుమారి వివరించారు.మండల వ్యవసాయఅధికారి పి శ్రీదేవి, గ్రామవిస్తరణ అధికారి లావణ్య , రైతులు పాల్గొన్నారు.

## పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**ఆమదాలవలస, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్య క్రమంలో భాగంగా బుధవారం ఆమదా వలస పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు జాతీయ జెండాలు పట్టుకొని జై భారత్, వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ దేశభక్తిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పేడాడ సూరపు నాయుడు, పాతిన గడ్డయ్య, చింతాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కిల్లాడ సెక్రటరీ అప్పలస్వామి అనారోగ్యంతో మృతి

**సీతంపేట, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** సీతంపేట మండలం కిల్లాడ గ్రామ సచివాలయం సెక్రటరీ అల్లాడ అప్పలస్వామి అనారోగ్యంతోబుధవారం మృతిచెందారు మృతి చెందిన సెక్రటరీ అల్లాడ అప్పలస్వామి స్వగ్రామం వీరఘట్టం మండలం యం. రాజపురం గ్రామం.అప్పలస్వామి మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. అప్పల స్వామి వార్త తెలిసిన వెంటనే ఎంపిడిఓ గీతాంజలి,ఈ ఒపిఆర్డి సత్యం ఎంపిపి ఆదినారాయణ, సీతంపేట సెక్రటరీ లంతా ఎం రాజపురం వెళ్లి కుటుంబానికి తమ సంతాపం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే జయకృష్ణ దిగ్భ్రాంతి కిల్లాడ సెక్రటరీ అప్పల స్వామి ఆకస్మికంగా మృతి చెందడ పట్ల స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ది గ్భ్రాం తి వ్యక్తం చేశారు. అప్పస్వామి స్వగ్రామం ఎం రాజపురం కావడంతో జయకృష్ణ స్పందించారు. కుటుంబానికి ప్రభుత్వం నుండి రావాల్సిన రాయి తీలుపై అధికారుతో మాట్లాడు తామన్నారు. టీడీపీ నేత నిమ్మక పాండు రంగారావు సైతం అప్పల స్వామి కుటుంబాన్ని పరామర్శించారు.

## ఎవరికివారే జనసేన తీరే..!

(మొదటి పేజీ తరువాయి)

భావిస్తున్నదనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. నిన్నటి ఎన్నికల్లో రాష్ట్రంలో పోటీ చేసిన ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో గెలుపొంది నూరుశాతం స్ట్రైక్ రేటు సాధించామని అధినేత పవన్ కల్యాణ్ సహా ఆపార్టీ ముఖ్యులు గొప్పగా చెప్పుకొస్తున్నారు. నిజానికి, కూటమి ఏర్పాటు ఫలితమే జనసేనకు దక్కిన ఈ విజయమని ప్రజలు భావిస్తున్నారు. మూడుపార్టీల మధ్య ఓట్ల బదిలీ వందశాతం సాఫీగా జరిగినందునే జనసేన నూరుశాతం స్ట్రైక్ రేటుకు దోహదపడిందని పరిశీలకులు మొదట్నుంచీ చెబుతున్నారు. విడివిడిగా పోటీచేసుంటే, జనసేన పోటీచేసిన 21 స్థానాల్లో ఎన్ని స్థానాలతో సరిపెట్టుకోవాల్సివచ్చేదో అనే కామెంట్లు ఉండనే ఉన్నాయి. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఉండరనేది ఎంతనిజమో.. రాజకీయాల్లో హత్యలుండవు, ఆత్మహత్యలే అనేది అంతే నిజం. ఇప్పుడు రాష్ట్రంలో ఇప్పుడున్న కూటమి పొత్తులు, వచ్చే ఎన్నికల నాటివరకు ఉండే అవకాశాలు తక్కువ. పొత్తుల్ని నమ్ముకొని రాజకీయాలు కొనసాగించే పార్టీలు, అతి తక్కువ కాలంలో పతనమై, కనుమరుగై చరిత్ర గర్భంలో కలిసిపోయిన దృష్టాంతాలు వర్తమానంలో ఎన్నో చూస్తున్నాం. జనసేనాని పవన్ కల్యాణ్ కూడా ఇది గ్రహించారో ఏమో ఆయన ఇటీవల కాలంలో మెల్లమెల్లగా పరిపక్వత ప్రదర్శిస్తున్నారు. ఎన్నికల్లో గెలుపు తర్వాత ఆయన, రాజకీయ దూరదృష్టితో వ్యవహరిస్తున్నారు. కానీ, సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించకుండానేలవిడిచి సాము చేయడం వల్ల ఏం ప్రయోజనమని పార్టీశ్రేణులు ఆవేదనకు గురవుతున్నాయి. జిల్లా విషయానికొస్తే, ఇప్పటివరకు, పార్టీ పరిస్థితి నానాటికి తీసికట్టు నాగంభట్టుగా తయారైంది. సంస్థాగత నిర్మాణం లేనేలేదు. అణామతు మండల కమిటీలతో మమ అని పించేస్తున్నారు. గ్రామస్థాయి కార్యకర్తలు తమ ఇబ్బందులు చెప్పుకోడానికి దిక్కు దివానం లేదు. జిల్లాస్థాయిలో నాథుడు అసలే లేదు. దీంతో, జనసైనికులు, వీర మహిళలు అయోమయంలో ఉన్నారు. త్వరలో, నామినేటెడ్ పదవుల పందేరంపై చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టారు. పార్టీల బలాబలాలు ప్రాతిపదికన పదవులుంటాయని ఇప్పటికే ఆయన స్పష్టం చేశారు. అలాంటి సమయంలో, జనసేన అధిష్టానానికి జిల్లానుంచి ఎవరు సిఫారసు చేసే బాధ్యతను ఎవరు తీసుకుంటారు? తొలినుంచి పార్టీకి అంకితమైనవారితోపాటు, కొత్తగా పార్టీలో చేరినవారు కూడా పదవులను ఆశిస్తున్నారు. అయితే, జనసేన హైకమాండ్ దృష్టికి తీసుకువెళ్లే సారధి లేకపోవడంతో గందరగోళం నెలకొంది. పాలవలస యశస్విని, ఎమ్మెల్యే లోకం మాధవి ఎంతోకొంత క్రియాశీలంగా ఉన్నారు. నాయకులమని చెప్పుకుంటున్న కొంతమంది మీడియా సమావేశాలకు మరికొందరు సోషల్ మీడియా పోస్టులకే పరిమితమవుతున్నారు. ఇదేతీరు కొనసాగితే, మరో ఏడాది తర్వాత జరిగే స్థానిక సంస్థలు ఎన్నికలనాటికి కూడా పార్టీ పరిస్థితి మెరుగయ్యే అవకాశం ఉండదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా, హైకమాండ్, జిల్లాలో నాయకులమని చెప్పుకుంటున్నవారు, ముందుగా సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలని జనసైనికులు, వీర మహిళలు కోరుతున్నారు. చూడాలి మరి, జనసేనాని ఎలా స్పందిస్తారో..!!

## దేశభక్తిని పెంపొందించడమే ..

(మొదటి పేజీ తరువాయి)

స్వయంగా ఎంపీ సీఎం రమేష్ బైక్ నడుపుతూ ప్రధాన కూడలి మీదుగా ప్రజలకు అభివాదం చేస్తూ భారత్ మాతాకీ జై నినాదాలు చేస్తూ పట్టణంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారంపూడి పరమేశ్వరరావు, టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు , మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహనీయుల బాటలో పయనిద్దాం..

అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:

దేశం కోసం అహర్నిశలూ శ్రమించి, స్వాతంత్ర్య సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ వారి బాటలో పయనిద్దామని, వారిలాగే భావితరాలకు స్ఫూర్తిగా నిలుద్దామని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. ఈ నెల 2వ తేదీ నుంచి జరుగుతున్న హర్ ఘర్ తిరంగా ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా బుధవారం ఉదయం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుంచి నెహ్రూ చౌక్ మీదుగా తిరిగి ఎన్టీఆర్ స్టేడియం వరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, క్రీడాకారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై హర్ ఘర్ తిరంగా అంటూ నినదిస్తూ మువ్వెన్నల జెండా చేత బట్టి ముందుకు సాగారు. వీక్షకుల్లో జాతీయ భావాన్ని, స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేశారు.హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ , అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె. విజయభాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఊపి హర్ ఘర్ తిరంగా ర్యాలీ ను ప్రారంభించారు. ఈ క్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి చిన్ని కృష్ణ, డి.ఎఫ్.ఓ.లక్ష్మణరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, డి.ఎస్.డబ్ల్యూ.ఎస్. అధికారి మంజులవాణి , ఇతర జిల్లా అధికారులు ర్యాలీగా సాగారు. అనంతరం నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి, ప్రతిజ్ఞ చేసి విద్యార్థులు, అధికారులు, క్రీడాకారులతో కలిసి తిరిగి ఎన్టీఆర్ స్టేడి వరకు ర్యాలీ కొనసాగింది. అక్కడకు విచ్చేసిన వారిని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావటంలో స్వాతంత్ర్య సమర యోధులు ఎంతో కృషి చేశారని, ఎన్నో త్యాగాలను చేశారని గుర్తు చేశారు. వారి త్యాగాలను, సాహసాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. వారి బాటలో పయనించి యువత ఎదగాలని ఆకాంక్షించారు. దేశ ప్రయోజనాలు, సమాజ హితం కోసం అంకితభావంతో పని చేయాలని సూచించారు.

## అన్న క్యాంటీన్‌కు మంత్రి రూ.5 లక్షలు విరాళం

### అన్న క్యాంటీన్‌కు శంకుస్థాపన



**సాలూరు, ఆగస్టు 14, మేజర్‌న్యూస్**

సాలూరులోని అన్న క్యాంటీన్‌లో భోజనం అందిం చేందుకు మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి రూ. 5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. బుధవారం సాలూరు తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో అన్న క్యాంటీన్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. రూ.60 లక్షల అంచనా వ్యయంతో భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పేదలు ఆకలితో అలమటించరాదనే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది పేదల పట్ల మహత్తర కార్యక్రమం అని ఆమె పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా పేదలకు ఆహారం అందించే కార్యక్రమం జరగలేదని, ముఖ్యమంత్రి భాద్యతలు చేపట్టిన మొదటి రోజే అన్న క్యాంటీన్ లకు సంతకం చేశారని ఆమె తెలిపారు. రూ.5లకే భోజనం అందిస్తున్నామని ఆమె తెలిపారు. పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు లేదా మరేదైనా పండుగ సందర్భాలలో అన్న క్యాంటీన్ లలో ఆహారాన్ని అందించి సోదరభావంతో ఆనందకరమైన క్షణాలను పంచుకోవాలని ఆమె ప్రజలను కోరారు. స్థల గుర్తింపు కారణంగా సాలూరులో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం కొన్ని రోజులు ఆలస్యమవుతుందని ఆమె తెలియజేశారు. మున్సిపల్ కమీషనర్ శ్రీమతి ప్రసన్న, మాజీ ఎమ్మెల్యే భంజ్ దేవ్, ఇతర అధికారులు, అనధికారికులు హాజరయ్యారు.

## 2 కోట్ల 32 లక్షలు ఆస్తి పన్ను వసూల్

గాజువాక, ఆగస్టు 14, మేజర్ న్యూస్



గాజువాక జోనల్ కార్యాలయం రెవిన్యూ అధికారులు ఒక్క రోజులోనే రికార్డు స్థాయిలో 2 కోట్ల 32 లక్షల ఆస్తి పనులు వసూలు చేసి ఆ చెక్కును జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ కు అందజేశారు. గాజువాక రెవెన్యూ వార్డ్ 60లో ఉన్న ఐలా నుంచి రూ.2,32,68,809 ఆస్తి పన్నును జోనల్ కమిషనర్ బి. సన్యాసినాయుడు, ఆర్ ఓ రామనారాయణ సూచన మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఐలా నుంచి 2 కోట్ల 32 లక్షల 68 వేల 809 రూపాయల ఆస్తి పన్నును వసూలు చేసి ఆ చెక్కును ఎడిసి బి. వి.రమణమూర్తి, డిసిఆర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ కు అందజేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బి. సన్యాసినాయుడు, ఆర్వో రామనారాయణ, ఆర్ఐలు రెడ్డి మోహన్, సుభాన్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం

### జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి

#### గంట్యాడ మండలం గిరిజన గ్రామాల్లో పర్యటన - గిరిజనుల సమస్యలపై ఆరా




విజయనగరం బ్యూరో, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:

జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి కె విజయ కల్యాణి బుధవారం గంట్యాడ మండలంలోని రోడ్డు మార్గం లేని గ్రామాలైన దిగువకొండపర్తి,అడ్డతీగ,మరియు ముసలి కంటి గ్రామాలలో పర్యటించారు. ఈ గ్రామాల్లో న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించినారు. పై మూడు గ్రామాల్లోని ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పించినారు. వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. వితంతు పింఛనులు అందని వారి గురించి అడిగి తెలుసుకున్నారు. వారి వివరాలు సేకరించారు .వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు ఒంటరి మహిళ పింఛన్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులై ఉండి లబ్ది పొందని వారి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా అర్హులై ఉండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా సంక్షేమ పథకాలు అందని ఎడల జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించవచ్చునని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 15 1 00 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని తెలియజేశారు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రజలకు ఎప్పుడు సేవ చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలియజేశారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలలో జరుగుతున్న బాల్యవివాహాలు కూర్చి అడిగి తెలుసుకున్నారు. బాల్యవివాహాలు చట్టరీత్య నేరమని అక్కడి గిరిజన ప్రజలకు తెలియజేశారు అట్టి వారిపై తగు చర్యలు ఉంటాయని ఆ విధంగా ఎవరూ చేయవద్దని వారికి హితువు పలికారు.ఈ అవగాహన సదస్సులో గంట్యాడ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీమతి హరిప్రియ గారు మండల సర్వేయర్ గ్రామ సర్పంచ్ సీతమ్మ సచివాలయ సిబ్బంది,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ కు మంత్రి శంకుస్థాపన



మేజర్ న్యూస్ సాలూరు ఆగస్టు 14

ఎన్టీఆర్ అన్న క్యాంటీన్‌కు మంత్రి సంధ్యారాణి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో బుధవారం నాయకులు, కార్యకర్తలు నడుమ శంకుస్థాపన గావించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకుగాను సీఎం చంద్రబాబు నాయుడు మొట్టమొదటి సంతకం చేశారన్నారు. ఎన్టీఆర్ అన్న క్యాంటీన్లో పేద ప్రజలకు ఐదు రూపాయలకే భోజనం జరుగుతుందన్నారు. చిరు వ్యాపారస్తులు, కూలీనాలీ చేసుకున్న వాళ్ళకి అన్న క్యాంటీన్లో ఐదు రూపాయలకే భోజనం దొరికితే తృప్తిగా తిని డబ్బులు ఆదా చేసుకోవచ్చన్నారు. మరో 40 రోజుల్లో ఈ అన్నా క్యాంటీన్ ప్రారంభం అవుతుందన్నారు. మీ పిల్లల పుట్టిన రోజులకు గాను, మీ తల్లిదండ్రుల పేర్ల మీద గాని ఇంకే సందర్భంలో కాని, వారి పేర్ల మీద అన్నా క్యాంటీన్లో డబ్బులు కడితే పేదలకు తృప్తిగా భోజనం పెట్టేవారవుతారన్నారు. తన వంతుగా ముందు ఐదు లక్షల రూపాయలు వితరణ ప్రకటించారన్నారు. అలాగే మాజీ ఏఎంసీ చైర్మన్ కేతిరెడ్డి చంద్రశేఖర్ లక్ష రూపాయలు, పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు 20 వేలు రూపాయలు ఇస్తామని పత్రికా ముఖంగా ప్రకటించారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు, ఏఎంసి మాజీ ప్రెసిడెంట్ కేతిరెడ్డి చంద్రశేఖర్ జనసేన పట్టణ అధ్యక్షుడు శివ, భాజాపా నియోజకవర్గ ఇన్చార్జి గొర్లె భాను తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి ట్రస్ట్ సాయి వికాస్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ




పాయకరావుపేట ఆగస్టు 14 మేజర్ న్యూస్.

సత్య సాయి ట్రస్టు సాయి వికాస్ వారి ఆధ్వర్యంలో కాళ్ల మాతి నాయుడు పర్యవేక్షణలో పాయకరావుపేట లో ఉన్న కొత్త హరిజనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు లింగాల కోలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జున్ రావు,చిట్టిబాబు,కాళ్ల సాయి చందు తదితరులు పాల్గొన్నారు.

## 104 వాహన సిబ్బంది సేవలను తనిఖీ చేసిన జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ అప్పారావు



ఆనందపురం, ఆగస్టు 14, మేజర్ న్యూస్

జిల్లా ఆరోగ్య శ్రీ పథకం జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అప్పారావు బుధవారం ఆనందపురం లో జరుగుతున్న 104 వైద్య శిబిరం నూ ఆకస్మిక తనిఖీ చేసేరు. 104 వాహనం సిబ్బంది పనితీరు నూ పరిశీలించడం తో పాటు అన్ని సౌకర్యాలు అమలు అవుతున్నాయో లేదో పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. ఫ్యామిలీ డాక్టర్ పథకం అమలు తీరును రికార్డ్ లను, రోజువారీ నివేదికలును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి షహనాజ్ సాధియ, సామాజిక ఆరోగ్య అధికారి పి సాంబమూర్తి, ఎం ఎల్ హెచ్ పీ సౌందర్య, ఏ ఎన్ ఎం దేవి, ఆరోగ్య కార్యకర్త రమణ రమేష్ ఆశ కార్యకర్త లు పాల్గొన్నారు

## దుస్తులు వితరణ



**జి మాడుగుల మేజర్ న్యూస్ ఆగస్టు 14,**

స్థానిక గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు బాలుర పాఠశాల 2 లో సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మోరి మోహన్ బాబు దుస్తులను పంపిణీ చేశారు. బాలుర 1,బాలుర 2, పాఠశాలలో తల్లిదండ్రు లేకుండా అనాధలుగా ఉన్న విద్యార్థులకు సుమారు 20 మందికి తన సొంత డబ్బులతో బట్టలు కొని బుధవారం పాఠశాలలో పంపిణీ చేశారు. మోహన్ బాబు దాతృత్వానికి పలువురు అభినందించారు.

## హర్ ఘర్ తిరంగా అభియాన్ తిరంగా యాత్ర




**టెక్కలి, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** టెక్కలిలో బుధవారం హర్ ఘర్ తిరంగా అభియాన్ తిరంగా యాత్ర టెక్కలి లో ఘనంగా నిర్వహించడం జరిగినది. నాయకులు,విద్యార్థులు జండాలతో పట్టణంలో ర్యాలీ చేపట్టారు. స్థానిక ఇందిరా గాంధీ కోడలి వద్ద మానవహారం నిర్వహించి'జై భారత్‌బీ'వందేమాతరం' అంటూ నినాదాలు చేశారు. టెక్కలి ,పాతపట్నం ,తిరంగా యాత్ర ఇన్చార్జి ఆన్నెపుఉమామహేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించడం. జరిగినది ఈ కార్యక్రమంలో టెక్కలి బిజెపి మండల అధ్యక్షులు గూన మీనా కుమార్ గారు, స్టేట్ కిసాన్ మోర్చా ఇరిగేషన్ కో కన్వీనర్ నడుపూరు లక్ష్మీనారాయణ,శ్రీకాకుళం జిల్లా యువ మోర్చా అధ్యక్షులు బూరే నరేంద్ర చక్రవర్తి, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ధూపాన రాజ్ కుమార్ రెడ్డి , టెక్కలి మండల ఉపాధ్యక్షులు జర్జన రాంజీ,హర్గర్ తెలంగాణ అభియాన్ తిరంగా యాత్ర ఇంచార్జ్ రాజేంద్ర నాయుడు, బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీ మదన్ మోహన్, శ్రీనివాస రావు, కాలేజ్ ప్రిన్సిపాల్ మోహన్,నాయకులు ఎదురు కామరాజు, మరియు,విద్యార్థులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## వీధ దీపాల సరఫరా వృధాపై సర్పంచుల గగ్గోలు



**పూసపాటిరేగ, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీలకు వీధి దీపాల విషయంలో పగలు రాత్రి అన్న తేడా లేకుండా నిత్యం వెలగడంతో అధిక బిల్లులో రావడం వలన పంచాయతీలు ఆదాయమంతా వీధి దీపాలకే పెట్టాల్సి వస్తుందంటూ సర్పంచులు శంఖా బత్తుల సత్తిబాబు, సోమ నాయుడు, సీతారాం శిక్షణ కార్యక్రమంలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు రావలసిన ఆదాయం రాకపోగా, అరకొర ఉన్న ఆదాయమంతా నీతి దీపాలకే పెట్టుబడి పెట్టాల్సి వస్తుందంటూ ఎంపీడీవో రాధిక ముందు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వీధి దీపాలకు నిత్యం వెలగకుండా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ఆటోమేటిక్ స్విచ్ లు ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఎంపీడీవో వద్ద తమ ఆవేదనను వ్యక్తం చేశారు. నిత్యం పగలు రాత్రులు వీధి దీపాలు వెలగడం వలన లైట్లు కూడా కాలిపోవడం వంటి సమస్యలు ఉత్పన్న అవుతున్నాయని ఫలితంగా పంచాయతీలో ఉన్న నిధులన్నీ వీధి దీపాలుగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అంటూ సర్పంచులు తమ అభ్రోశాన్ని వ్యక్తం చేశారు. దీనితో ఎంపీడీవో రాధిక కల్పించుకొని విద్యుత్ శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు తీసుకునేలా తమ వంతు కృషి చేయునన్నట్లు ఈ సందర్భంగా సర్పంచులకు హామీ ఇవ్వడంతో సర్పంచులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## సరికొత్త టీజర్ లో ఎంజి విండ్సర్

**విశాఖపట్నం, ఆగస్ట్ 14, మేజర్‌న్యూస్:** జేఎస్డబ్ల్యూ ఎం జి మోటార్ ఇండియా తమ రాబోయే వాహనం, భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ ( సి యు వి)ఎం జి విండ్సర్ యొక్క కొత్త టీజర్ ను విడుదల చేసిందని మీడియా ప్రతినిధి తెలిపారు వాహనం నీటిని చీల్చుకుంటూ ప్రయాణించగలిగే సామర్థ్యాలను ఇది చూపించిందని ఈ సరికొత్త టీజర్ ఎం జి విండ్సర్ ఇంజ నీరింగ్ శ్రేష్ఠత భారతదేశపు రోడ్ల పరిస్థితులకు అనుకూలత, విభిన్నమైన భూ ప్రాంతాల కోసం ఇంటిలిజెంట్ సియువి గా దాని స్థానాన్ని సూచించిందన్నారు .వర్షాకాలంలో భారతదేశంలో కారు డ్రైవర్లు ఎదుర్కొనే సాధారణ సమస్య వంటి సమస్యాత్మకమైన భూభాగాల్లో టీజర్ ఎం జి విండ్సర్ ఆత్మవిశ్వాసంతో ప్రయాణిస్తుందని ఎంతో సూక్ష్మంగా రూపొందించబడిన డిజైన్ తో, విండ్సర్ సులభంగా నీటి లోతులను నిర్వహిస్తుందన్నారు. ఈ టీజర్ విభాగంలో తొలిసారి సమర్పించిన ఏరో-లౌంజ్ సీట్ల యొక్క ఇటీవలి వెల్లడింపు తరువాత విడుదలైందని.ఇది ఇప్పటికే విభాగంలో సౌకర్యం, విలాసాల కోసం కొత్త ప్రామాణాలను ఏర్పాటు చేసిందని ఈ ఆధునిక ఫీచర్స్ కలయిక ఎంజి విండ్సర్ ను భారతదేశపు వినియోగదారుల కోసం ఎంజి విండ్సర్‌ను ఒక ప్రత్యేకమైన ఎం పికగా చేసిందని పనితీరు ఆచరణీతయలపై




ఎలాంటి రాజీ లేకుండా ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని కోరుకుంద న్నారు ప్రతి వివరానికి చూపించబడిన శ్రద్ధ ప్రపంచంలోనే ఈ అతి ఎక్కువగా ఆక్రమించబడిన కోటకు మరొక హాల్ మార్క్‌గా నిలిచిందని ఎంజి విండ్సర్ ఈ శ్రేష్ఠతను ప్రతిబింబి స్తోందన్నారు

## కళాకారుడు అంపోలు ధర్మారావు మృతి



**ఆమదాలవలస, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణం కృష్ణాపురం గ్రామానికి చెందిన అంపోలు ధర్మారావు (91) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈయన నాటక రంగంలో అనేక పాత్రలలో నటించి ప్రజల మన్ననలు పొందారు. వ్యవసాయశాఖలో జాయింట్ డైరెక్టర్ గా విధులు నిర్వహించి నాటక రంగం పై ఉన్న మక్కువతో దుర్యోధనుడు, అర్జునుడు వంటి పలు పాత్రలతో రాణిస్తూ గుర్తింపు పొందారు. ఈయనకు భార్యతో పాటు కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తె కేవీ రాజ్యలక్ష్మి ఆముదాలవలస మున్సిపల్ వైస్ చైర్మన్ గా,న్యాయవాది గాను స్థిరపడ్డారు. కుమారుడు షణ్ముఖరావు హోమియోపతి డాక్టర్ గా తమ సేవలను అందిస్తున్నారు. ధర్మారావు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

## అంగన్వాడీ -5 కేంద్రం లో స్వాతంత్ర్య వేడుకలు



**తెర్లాం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం స్థానిక అంగన్వాడీ-5 కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్త వై.శ్రీదేవి ప్రీ స్కూల్ పిల్లలకు విచిత్ర వేషధారణ చేసి జాతీయ నాయకుల చిత్ర పటాలతో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు. జాతిపిత నేత మహాత్మా గాంధీ స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ అల్లూరి సీతారామరాజు సర్దార్ వల్లభాయ్ పటేల్ జవ హర్ లాల్ నెహ్రూ పొట్టి శ్రీరాములు వంటి అమర వీరుల సంస్మరణ కథలు పిల్లలకు తెలియజేశారు. బ్రిటిష్ ప్రభుత్వం వారి హింసాత్మక సంఘటనలు గుర్తు చేసి పిల్లల్లో ఉత్తేజాన్ని ధైర్యాన్ని నింపారు. జాతీయ పతాక విశిష్టత పైన పలు సూచనలు అందించారు. ఆమెతో పాటు ఆయా లక్ష్మి ప్రీ స్కూల్ పిల్లలు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేసిన శిమ్మ లక్ష్మణరావు



**నరసన్నపేట, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం అదవి నారాయణ వలస ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 25 మంది విద్యార్థులకు తెలుపు రంగు ఏకరూప దుస్తులను గ్రామానికి చెందిన శిమ్మ లక్ష్మణరావు ఉచితంగా అందజేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులందరూ తెలుపు రంగు ఏకరూప దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యే విధంగా విద్యార్థులందరికీ గత 15 రోజుల క్రితం కొలతలు తీసుకుని వారికి అనుగుణంగా వస్త్రములు కుట్టించి అందజేసిన శిమ్మ లక్ష్మణరావు, కుటుంబ సభ్యుల దాతృత్వాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టేకి సుధీర్, విద్యా కమిటీ చైర్మన్ బైరి రామచంద్రరావు, వార్డు సభ్యులు వాన శ్రీరాములు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు తనయుడు సాఫ్ట్వేర్ ఉద్యోగి శిమ్మ సాయిరాం పాల్గొని విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేశారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అక్రమణకు గురైన బ్రాహ్మణరేవు రహదారి



**జలుమూరు సూర్య, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** శ్రీముఖలింగం గ్రామంలో బ్రాహ్మణులు నదికి పోయే రహధారిణి ఆ పక్కన వ్యవసాయం చేసే రైతులు అక్రమించుకుని తమ సొంతబూమిలో కలుపుకున్నారు. దినిపై ఎంతా మందీ అధికారులకు పిర్యదు చేసిన ఫలితం లేదు. గాథ ప్రభుత్వం హైయంలో స్పందన కు నాలుగు ఐదు సర్లు పిర్యాదు చేస్తే మండల రేవిన్యు అధికారులు తూతూ మంత్రంగ రాహదారి మార్గాన్ని గుర్తించి వెళ్లిపోయారు తప్పా తగీన చర్యలు తీసుకోలేదు. ఇకనైనా ఆ రహదారి కి మోక్షం దొరుకుతుందా లేద అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

## బొబ్బిలి పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

### పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్



**బొబ్బిలి, ఆగస్టు14, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణం లో బుధవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ ప్రారంభించారు. ఈ మేరకు 78వ స్వాతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గౌరవ బొబ్బిలి పురపాలక సంఘ చైర్పర్సన్ శ్రీ సావు వెంకట మురళీకృష్ణ రావు మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి ల ఆధ్వర్యంలో పురపాలక సంఘ మెప్మా రిసోర్స్ పర్సన్ లు మరియు సిబ్బందితో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం పైపట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా గౌరవ చైర్పర్సన్ శ్రీ సావు వెంకట మురళీకృష్ణ రావు మరియు శ్రీమతి కమిషనర్ శ్రీమతి ఎల్.రామలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్క భారతీయ పౌరులు వారి ఇళ్లపై గురు వారం మువ్వన్నెల జెండా ఎగురువేసి స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవాలని తెలియజేశారు.

## పిర్యాదు పై విచారణ చెపట్టిన ఏపిడి



**జలుమూరు సూర్య, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జలుమూరు మండలం తేదీ 14-08-24 నా కరక వలస క్షేత్ర సహాయకులు పెడడా ఈశ్వం ్రావు పై పెడడా రామారావు వారు ఇచ్చిన ఫిర్యాదు గురించి నరసన్నపేట క్లస్టర్ బి మురళి కృష్ణ గారు విచారణ చేపట్టడం జరిగింది. రానివారికి పేరులు రాస్తున్నారని డబ్బులు కలెక్ట్ చేస్తున్నారని. వాటిపై సమగ్ర విచారణ చేపట్టి పై అధికారులకు నివేదక సమర్పించడం జరుగిందీ వీరితో పాటు శేఖర్ పంచాయతీ కార్యదర్శి ఉపాధి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## టెక్కలి రూరల్ సీఐగా కె శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ



**టెక్కలి, ఆగష్టు 14, మేజర్‌న్యూస్:** మండలంలో నూతన టెక్కలి రూరల్ సీఐగా కె శ్రీనివాసరావు బుధవారం సర్కులర్ పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంటెలిజెన్స్ విభాగం సిఐ గా ఉన్న ఈయన సాధారణ బదిలీలలో భాగంగా టెక్కలి సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డిని, టెక్కలి డిఎస్పి బాలచందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుత్యాన్ని అందజేశారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ టెక్కలి రూరల్ సర్కిల్ పరిధిలోని శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజల సహకరించాలని అన్నారు. టెక్కలి ఎస్ఐలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఎమ్మార్వో కు పుష్పగుచ్ఛంతో సత్కారం



**జలుమూరు సూర్య, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** స్థానిక ఎమ్మార్వో జి. లక్ష్మీమనారాయణకు శ్రీకాకుళం జిల్లా సోషల్ జస్టిస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు,బలగ రామా రావు, జామన రామా రావు, డి.త్రినాధరావు పుష్ప గుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు సంఘం యొక్క సమస్యలను విన్నవించారు. ఎమ్మార్వో వాటికి స్పందించి సాధ్యమైనంత వరకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ అవసరం



**సారవకోట, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** సారవకోట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు జిల్లా వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం వైద్య సిబ్బందితో వైరల్ ఫీవర్పై చర్చించారు. అనంతరం రికార్డును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు ప్రజలకు ఆరోగ్యం పైన అవగాహన కల్పించాలన్నారు. ఆయనతో అసిస్టెంట్ పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్ కుమార్, వైద్యాధికారిణి సౌమ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువులు సరఫరా లో రైతులకు ఇబ్బందులు రానివ్వద్దు

### మండల సమావేశం లో ఎమ్మెల్యే గోవిందరావు అధికార్లుకు ఆదేశం



**కొత్తూరు, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ వరి సీజన్ ఎరువులు సరఫరా రైతులకుఎటువంటి ఇబ్బందు లు రాకుండా వ్యవసాయ అధికార్లు చర్యలు తీసు కోవాలి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు సవర సావిత్రి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం లో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వ్యవసాయ సమస్యలు పై ఏవో స్వర్ణలత మాట్లాడుతూ మెట్టూరు , కర్లెమ్మ , కొత్తూరు 1 రైతుసేవా కేంద్రాలు తప్ప మిగిలిన కేంద్రాలు ద్వారా ఎరువులు సరఫరా చేసామని చెప్పగా మెట్టూ రుబిట్ 3సర్పంచ్ తమ పంచాయితీ కి సకాలంలో ఎరువులు సరఫరా చేయక పోతే ఎమ్మెల్యే సిఫార్స్‌తో ఏడు టన్నులు మాత్రమే సరఫరా చేశారని అన్నారు. సకాల ంలో ఎరువులు సర ఫరా చేయకపోవడంతో ప్రైవేట్ డీలర్లు వద్ద బస్తా కు సుమారు వంద రూపాయలు అధికం చెల్లించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని సర్పంచ్ అన్నారు. రెండవ విడతలో రైతులకు అవసరమైన ఎరువులుసరఫరా కు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మండలం లో ఆకస్మిక తనికీలు ఉంటాయని అధికార్లు అప్రమత్తత గా ఉండాలని ఎమ్మెల్యే గోవిందరావు ఆదేశించారు. కౌలు రైతులను గుర్తించేందుకు గ్రామసభలు ఏర్పాటుచేయాలని వైస్ యంపిపి యల్ తులసీ వర ప్రసాద రావు కోరారు. తల్లికి వందనం పథకం ప్రైవేట్‌పాఠశాలలకు వర్తింపు చేయకుండా ప్రభుత్వ పాఠశాల లకు వర్తించే విధంగా సంభంధిత మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లాలని, ఆకులతంపర సర్పంచ్‌నాగల్ల అప్పన్న ఎమ్మెల్యే గోవిందరావు కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు వర్తింపు చేయడం వలనప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమైపోతున్నాయని అన్నారు ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం కాకుండాచూడాలని కోరారు. ఆకులతంపర గ్రామంలో పంపు హౌస్ కు తాళం వేయడం వల్ల గ్రామం లో మంచినీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టి కి వెళ్ళినా ఫలితం లేదని సర్పంచ్ అప్పన్న అన్నారు. యన్ ఆర్ జి ఇ యస్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేస్తున్నామని, అవసరమైన పనులు సభలో ఆమోదం చేసుకోవాలని ఎ పి ఓ హేమలత తెలియ జేశారు. సమావేశం లో యంపిడిఓ పావని ,పంచాయితీరాజ్ జెఇ దుర్గా ప్రసాద్, కార్యాలయం సూపరెండెంట్ బి వి ఆర్ ప్రసాదరావు, మెట్టూరు మెడికల్ ఆఫీసర్ తేజస్విని పలువురు ఎంపిటిసిలు ,సర్పంచ్ లు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ విధానం ద్వారా అందరికీ విద్య: ఎంఈఓ దాలినాయుడు.

### - ఓపెన్ స్కూల్ విధానం పై అవగాహన సదస్సు




**నరసన్నపేట,ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ కార్యాలయములో మండల విద్యాశాఖ అధికారి పి. దాలినాయుడు అధ్యక్షతన ఓపెన్ స్కూల్ విధానంపై సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, సి ఆర్ ఎం టి లు, పి టి ఐ లకు, అవగాహన కల్పించే ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓపెన్ స్కూల్ విధానం ద్వారా అందరికీ విద్య అందించవచ్చునని మండల విద్యాశాఖ అధికారి పి. దాలినాయుడు అన్నారు. ఒక్కరోజు శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ వెల్ఫేర్ అసిస్టెంట్లు, సిఆర్ఎంటిలు, పి టి ఐ లు, అంగన్వాడి వర్కర్స్ తమ పరిధిలోని 10వ తరగతి పూర్తి చేయకుండా మధ్యలో మానివేసిన వారిని గుర్తించి వారి అందరిని ఓపెన్ స్కూల్ విధానంలో 10వ తరగతి ఇంటర్మీడియట్ కోర్సులో చేర్పించుటకు సహకరించ ్వలసిందిగా విజ్ఞప్తి చేశారు. వారందరూ 10వ తరగతి ఇంటర్మీడియట్ పూర్తి అయ్యే విధంగా వారిని మోటివేట్ చేయవలెనని, ఆగస్టు 31 నాటికి 14 సంవత్సరాలు నిండి ఉన్న వారందరూ అర్హులే అని, ఇటువంటి వయోపరిమితి లేదని తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ ఒరియా మీడియంలో 10వ తరగతి పూర్తి చేసుకోవచ్చని, దివ్యాంగులకు పరీక్షా ఫీజులో రాయితీ కలదని, బడి బయట ఉన్న పిల్లల్లో ఇటువంటి విద్యార్థులు ఎక్కడైనా గుర్తిస్తే వారిని ఊపిరి స్కూల్ విధానంలో 10వ తరగతి ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు

# ఘనంగా హర్ ఘర్ తిరంగా



**పార్వతీపురం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** హర్ ఘర్ తిరంగా కార్యక్రమం జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక మాట్లాడుతూ పౌరునిలో దేశభక్తి భావాన్ని రగిలించి దేశ సమగ్రతను పెంపొందించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆర్ సి ఎం స్కూల్ సముదాయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు హర్ ఘర్ తరంగ ర్యాలీని నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులతో సాగిన చైతన్య ర్యాలీని జాయింట్ కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌరునిగా దేశ సమగ్రతను, జాతీయ సమైక్యతను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. దేశ సమగ్రతను సామరస్యాన్ని, జాతీయ పతాకం యొక్క ప్రాముఖ్యతను మరింత పెంపొందించేందుకు హర్ ఘర్ తరంగ మహోన్నతమైన కార్యక్రమమని అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల జీవిత గాధను మననం చేసుకొని దేశాభివృద్ధికి యువత పునరంకితం కావాలని పునరుద్ఘాటించారు. ప్రతి భారతీయునిలో దేశభక్తి పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, యువత భాగస్వామ్యులు కావాలని దేశ సమగ్రతను కాపాడే ఈ మహోన్నత కార్యక్రమములో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని, దేశభక్తి పెంపొందించాలని ఆమె పిలుపు నిచ్చారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధులను, వారి నిస్వార్థ సేవలను ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడు, రెవిన్యూ డివిజనల్ అధికారి కె హేమలత, జిల్లా విద్యా శాఖ అధికారి జి.పగడాలమ్మ, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు, పాల్గొన్నారు.

## వై ఎం సి ఏ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

### - 2028 ఒలంపిక్స్ లో భారతదేశ సత్తా చాటాలి : గొద్దు చిట్టిబాబు



**నరసన్నపేట, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట జూనియర్ కళాశాల ప్రాంగణంలోని వై ఎం సి ఏ ఆధ్వర్యంలో విద్యార్థులు క్రీడాకారులతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ నిర్వహించాలని నినాదిస్తూ వై ఎం సి ఏ సెక్రెటరీ గొదు చిట్టిబాబు ఆధ్వర్యంలో జాతీయ జెండాలు చేతబూని మీరా భారత్ మహాన్, భారత్ మాతకు జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ ప్రధాన మం త్రి మోడీ ఇచ్చిన నినా దం మేరకు ఆజాధికా అమృ త్తోత్సవాల్లో భాగంగా ప్రతి భారతీయుడు జాతీయ జెండాకు వందనం తెలపా లని, అది మనందరి కనీస ధర్మం అని, ఆగస్టు 15 మొదలుకొని వారం రోజులపాటు హర్గర్ తిరంగా కార్యక్రమాన్నినిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్యారిస్ లో జరిగిన ఒలంపిక్స్ క్రీడల్లో భారతదేశ జాతీయ గీతాన్ని కూడా వినిపించుకోలేని పరిస్థితి దాపురించిందని, కనీసం ఒక్క బంగారు పతకం కూడా గెలుచుకోలేక భారత గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో చాటి చెప్పలేకపోవడం బాధాకరమని 2028లో లాస్ ఏంజెల్స్ లో నిర్వహిస్తున్న ఒలంపిక్స్ నాటికైనా భారతదేశ గౌరవాన్ని ఇనుమడింపజేసే విధంగా 10 బంగారు పథకాలు సాధించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించి, దానికి తగ్గట్టుగా ప్రణాళిక రూపకల్పన చేయాలని క్రీడాకారులకు అవసరమైన కోచింగ్ కల్పించి, దేశ ఔన్నత్యాన్ని చాటాలని ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర క్రీడల మంత్రిదీనికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎంసీఏకార్యవర్గ సభ్యులు, సభ్యులు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఖ్యాతి వృద్ధాశ్రమంలో అన్న వితరణ

### నిరుపేదల ఆకలి తీర్చటం ఎంతో ఆనందాన్నిస్తుంది- కొంకాన్య మురళీధర్




**శ్రీకాకుళం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** కొంక్యాన గోవిందరాజులు 14వ వర్ధంతి సందర్భంగా నగరంలోని ఖ్యాతిఫౌండేషన్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్న వితరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొంక్యాన గోవిందరాజులు ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ కొంకాన్య.మురళీధర్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, కొన్ని వేడుకలకు అధిక ధనాన్ని వృధా చేసే బదులు, నిరుపేదల ఆకలి తీర్చటం ఎంతో ఆనందాన్నిస్తుందన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఫౌండేషన్ కు అవసరమైన సామగ్రిని అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్, సరోజ, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దవళ ఆనందరావు, దిశ సాయంకాల పత్రిక ఎడిటర్ అల్లు వెంకటరమణ, ఖ్యాతి ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ ఆర్.శ్రావణి, కొంక్యాన. శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతికి స్ఫూర్తి...జాతీయ జండా

### 150 అడుగుల జండాతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**బొబ్బిలి, ఆగస్టు14, మేజర్‌న్యూస్:** దేశ ప్రజలకు స్ఫూర్తిని, గుర్తింపును ఇచ్చేది జాతీయ జండానేనని ప్రతి వారు జాతీయ జండాను గౌరవించాల్సిన బాధ్యత వున్న దని బొబ్బిలి అర్ డి ఓ శ్రీమతి సాయి శ్రీ అన్నారు. బుధవారం కారుణ్య ఫౌండేషన్ ,రోటరీ క్లబ్ సంయుక్త నిర్వహ ణలో ఆ సంస్థల చైర్మన్ జె సి రాజు ఆధ్వర్యంలో స్వాతంత్ర స్ఫూర్తిని చాటేలా 150 అడుగుల జాతీయ జండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ తిరంగా ర్యాలీ ని ఆర్డీవో సాయి శ్రీ, బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ ఎల్ . రామ లక్ష్మి టి డి పి ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాస రావు, ఉద్యోగ, పింఛను దారుల రాష్ట్ర నాయకులు రౌతు రామ మూర్తి నాయుడు అతిధులుగా పాల్గొని జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. వివిధ కాలేజీల నుండి రెండువందల విద్యార్థులు హాజరై వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నినాదాలు చేస్తూ ర్యాలీ లో పాల్గొన్నారు. హాజరైన ప్రతి ఒక్కరికి జాతీయ జండాలను పంపిణీ చేశారు. కమిషనర్ రామ లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో జాతీయ జండా ఉండాలని అది ఐక్యతను , దేశభక్తిని పెంపొందిస్తున్నదని అన్నారు. రౌతు రామ్మూర్తి మాట్లాడుతూ దేశంలో భిన్న మతాలు ఆచారాలు, సంప్రదాయాలు సంస్కృతులు వున్నా మనమంతా ఒకటే అనే భావన జాతీయ జెండా మనకు తెలియచేస్తున్నదని అన్నారు. జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి భారతీయుడు దేశం యెడల విధేయత,భక్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ నిర్వహించగా క్లబ్ అధ్యక్షులు ఎస్ శ్రీనివాసన్ కె. రామ కృష్ణ ,ఎస్ ఐ శ్రీ హరి, ఏ ఎస్ ఐ ఆదిత్య, త్రినాధ, సాయి కిరణ్ యాదవ్, అనిల్, ప్రజలు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి



**సీతంపేట, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** సీతం పేట గ్రామం లో"హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఉండవలెనని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీ పి అప్పలరాజు మరియు ఎం పి డిఓ గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల్ని త్యాగాలు గుర్తుంచుకుందాం

### -ఎన్ఎస్ఈ ఎండీ ఆశిష్‌కుమార్ చౌహాన్



**విశాఖపట్నం, ఆగష్టు 14, మేజర్‌న్యూస్:** భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమరులైన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాల్సిందిగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) ఎండి, సీఈవో ఆశిష్‌కుమార్ చౌహాన్ పిలుపునిచ్చారు. ప్రగతిశీల సంపన్న దేశాన్ని ఊహించిన మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గౌరవిద్దామన్నారు. ఒక ఫ్రంట్ లైన్ రెగ్యులేటర్‌గా ఉండటంతో పాటు భారతదేశంలో సంపద సృష్టికి ఉత్ప్రేరకంగా, మేము బలమైన మరియు మరింత కలుపుకొని ఉన్న దేశాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉన్నామన్నారు ఎన్ఎస్ఈ పెట్టుబడిదారుల అవగాహన రక్షణ కోసం పెట్టుబడి మార్కెట్లను దేశ నిర్మాణం వైపు తన నిరంతర ప్రయత్నాలలో ప్రోత్సహిస్తూనే ఉందనీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు.

## ఆకట్టుకుంటున్న భారతదేశ చిత్రపటం



**ఆమదాలవలస రూరల్, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** ఆయుష్మాన్ భారత్ లో భాగంగా విద్యార్థుల రూపొందించిన భారతదేశ చిత్రపటం ఆకట్టుకుంటుంది. ఆముదాలవలస మండలం వెదుళ్లవలస గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు వినూత్న రీతిలో చిత్రపటం వేశారు. తులసి, మునగ, వేప, మర్రి, గన్నేరు, బొప్పాయి, రావి ఆకులతో రూపొందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆయుష్మాన్ భారత్ లో భాగంగా ఆకులతో ఈ చిత్రపటాన్ని తయారు చేయడం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రపటాన్ని హెచ్ఎం దాసరి నారాయణరావు ఆధ్వర్యంలో రూపొందించారు.

## కొద్ది కాలమైనా చాలా నేర్చుకున్నా పీఓ రాహుల్ కుమార్ రెడ్డి



**సీతంపేట, ఆగష్టు 14, మేజర్‌న్యూస్:** సీతంపేట, ఐటిడిఎ పీవోగా పనిచేస్తూ పశ్చిమ గోదావరి జాయింట్ కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్న టి.రాహుల్ కుమార్ రెడ్డిని బుధవారం ఐటిడిఎ ఉద్యోగులు సన్మానించి, ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సంధర్భంగా పీవో మాట్లాడుతూ సీతంపేట ఐటిడిఎ పీవోగా కొద్దిరోజులే పనిచేసినప్పటికీ చాలా నేర్చుకొన్నానని అన్నారు. సీతంపేట ఏజెన్సీ ప్రాంతం చాలా బాగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చిన్నబాబు, డీడీ అన్నాదొర, పీహెచ్ వో గణేష్, ఉపాధి హామీ ఏపీడీశ్రీహరి , ఎంపిడివో గీతాంజలి, ఏఎంవో కోటిబాబు, డీపీవో సతీష్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీని గుర్తించిన పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ వారికి అభినందనలు



**జలుమూరు సూర్య, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో గత కొంతకాలంగా భ్రష్టు పట్టిన పంచాయతీరాజ్ వ్యవస్థను పునః పరిశీలించి గ్రామ స్వరాజ్యాన్ని కాపాడిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గారికి సీనియర్ సర్పంచ నరసన్నపేట నియోజకవర్గ టిడిపి రైతు విభాగ కన్వీనర్ చల్లవానిపేట పంచాయితీ సీనియర్ సర్పంచ్ పంచ రెడ్డిరామచంద్రరావు అభినందనలు తెలిపారు. గతంలో లేని విధంగా పంచాయతీల్లో స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకునేందుకు పదివేల రూపాయలు నిధులు ప్రకటించడం ఆనందాయకమైన అన్నారు

## నూతన ఎంపీడీవోగా లక్ష్మీబాయి బాధ్యతల స్వీకరణ



**టెక్కలి, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** నూతన ఎంపీడీవో గా చింతాడ లక్ష్మీబాయి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో విజయనగరం జిల్లాకు బదిలీపై వెళ్లిన ఆమె తాజాగా బదిలీలలో ఎంపీడీవో లకు కేటాయించిన స్థానాలలో టెక్కలిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం,కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# కూటమి పాలనలో రైతే రాజు

## ఇది రైతు సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం - వంశధార కుడికాలువకు నీరు విడుదల

## - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులకు సాగునీరందక, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, ధాన్యం కొనుగోలు చేయక రైతులను పూర్తిగా అప్పుల ఊబిలో నెట్టిందని, కూటమి ప్రభుత్వ పాలనలో రైతే రాజు అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని అంపోలు పంచాయతీ లింగావలస లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద వంశధార కుడికాలువలోకి నీటిని బుధవారం విడిచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వంశధార కుడికాలువ ద్వారా సాగునీటిని సకాలంలో అందజేయక పోవడంతో రైతులు నానా అవస్థలు పడ్డారని తెలిపారు. కాలువల్లో పూడికలు, గుర్రపుడెక్క మూలంగా సాగునీటి ప్రవాహానికి అడ్డంకిగా నిలిచిందన్నారు. మరోవైపు కాలువలకు షట్టర్లు లేవు. కొన్నిచోట్ల షట్టర్లు పాడైపోయాయి. కనీసం కాలువల్లో గుర్రపుడెక్కను సైతం తొలగించలేదని చెప్పారు. గత పాలకుల, అధికారుల అనాలోచిత నిర్ణయాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కాలువల్లో పూడికతీత పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టామన్నారు. రైతులకు ఖరీఫ్ పంటలను వంశధార కుడికాలువ ద్వారా సకాలంలో నీరందించి వారి ముఖాల్లో ఆనందం నింపామన్నారు. అలాగే రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ రైతులు పండించిన ధాన్యం, ఇతర పంటలకు మద్దతు ధర కల్పిస్తామని, కౌలు రైతులు, రైతు కూలీలకు న్యాయం చేస్తామని చెప్పారు. ఈయనతో పాటు నీటిపారుదల శాఖ అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నానో ఎరువుల ద్వారా సత్ఫలితాలు



**సారవకోట, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** మార్కెట్లోకి అందు బాటులోకి వచ్చిన నానో యూరియా, నానో డీఏపీల వినియోగంపై రైతులు దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ ఏడీ రవీంద్రభారతి సూచించారు. సారవకోట మండలం అవలంగిలో రైతు కింజరాపు గోవిందరావు తన వరి పొలంలో మంగళవారం డ్రోన్ సహాయంతో చేపట్టిన ఎరువుల పిచికారిని ఏడీ పరిశీలించి, అన్నదాతలకు పలు సూచనలు చేశారు. నానో ఎరువుల వాడకం పెరగాలని తద్వారా సత్ఫలితాలు సాధించవచ్చునని ఏవో వెంకటరావు తెలిపారు.

## డా.బడాన దేవభుషన రావుకు ప్రతిష్టాత్మక అవార్డు

### - సేవే పరమవారధిగా దేవభుషన రావు




**శ్రీకాకుళం, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని, జరిగిన ఒక వర్చువల్ వేడుకలో ది ఫెయిర్ విజన్ ఫౌండేషన్ సంస్థ నుండి సర్టిఫికేట్ ఆఫ్ అచీవ్‌మెంట్ స్వాతంత్ర నాయక్ సమ్మాన్ అవార్డు లభించిందని, అవార్డు గ్రహీత డాక్టర్. బడాన. దేవభుషన రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మక అవార్డు రావటం, అందులోనూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ రోజు రావటం అదృష్టంగా భావిస్తున్నానని, అవార్డు మరింత బాధ్యతను పెంచిందని, అందరినీ కలుపుకుంటూ, మమేకమై సేవే పరమవారధిగా నిలుస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో పలువురు ప్రముఖులు, వక్తలు దేవభుషన రావుకు అభినందనలు తెలుపుతూ, సేవలకు తగిన గుర్తింపు లభించిందని కొనియాడారు.

## జోరువానలోనూ కొనసాగుతున్న అన్నాక్యాంటీన్



**శ్రీకాకుళం, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** పేదవాడికి పట్టెడన్నం పెట్టి ఆకలితో ఉన్న కడుపును నింపాలన్న కృతనిశ్చయంతో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించిన అన్నక్యాంటీన్ జోరువానలోనూ, మండుటెండల్లోనూ కొనసాగిస్తూ బుధవారం నాటికి 483 రోజులకు చేరుకుంది. బుధవారం ఉదయం నుంచి చిరుజల్లులు కురుస్తున్నప్పటికీ పేదల కోసం నిర్వహిస్తున్న అన్నక్యాంటీన్‌ను మధావిధిగా కొనసాగించారు. నగరంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన నిరుపేదలు, నిరాశ్రయులు, కూలీలు అన్న క్యాంటీన్ లో భోజనం చేసి కడుపు నింపుకుంటున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్‌లో నగరంలోని నిరాశ్రయులు, నిరుపేదలు, కూలీలు రూ.5 చెల్లించి కడుపారా భోజనాన్ని ఆరగించేవారు. అటు తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నక్యాంటీన్‌ను నిలుపుదల చేసి పేదవాడి కడుపుపై కొట్టారు. దీంతో కడుపు మండిన పేదవారు తన ఓటుతో వైసీపీని పాతాళానికి తొక్కేశారు. ఎమ్మెల్యే శంకర్ ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లో కడుపునింపుకున్న ప్రతి పేదవాడు ఆకలి తీర్చుకుని అన్నదాత సుఖీభవ అంటూ గొండు శంకర్‌ను దీవిస్తున్నారు. అన్నక్యాంటీన్ నిర్వహణ బుధవారంతో 483 రోజుకు చేరుకుంది.

## సామాజిక తనిఖీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి



**మెలియాపుట్టి, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** సామాజిక తనిఖీ సిబ్బంది ఇతర శాఖల సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని శ్రీకాకుళం జిల్లా విజిలెన్స్ అధికారి బి. లవ రాజు అన్నారు. బుధవారం మెలియాపుట్టి ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఉపాధి సిబ్బంది, ఐటీడీఏ ,పంచాయతీరాజ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చేసిన పనులకు సంబంధించిన డేటాను సామాజిక తనిఖీ బృందంకు సమర్పించాలన్నారు.తనిఖీ సమయంలో ఏదైనా సమస్య ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించుకునే దిశగా సిబ్బంది పరస్పరం కలిసి పనిచేయాలని తెలిపారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవిగా చేసి చూపించవద్దని సామాజిక తనిఖీ బృందానికి కోరారు.ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ లలో జరిగిన అభివృద్ధి పనులకు సామాజిక తనిఖీకి సంబంధించిన నివేదికలను పంచాయతీలో చదివిన అనంతరం ఎటువంటి చేర్పులు మార్పులు చేయకుండా అదే నివేదికను మండల స్థాయి సమావేశంలో చదవాలని తెలిపారు. అన్ని శాఖల సమన్వయం చేసుకొని సామాజిక తనికి బృందానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో జీ. భాస్కరరావు, సామాజిక తనిఖీ స్టేట్ రిసోర్స్ పర్సన్ రామారావు, ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించండి

## - మంత్రి అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి, ఆగస్టు మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాలకు సైతం ఆర్టీసీ మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర వ్యవసాయ, పశువవర్ధక, మత్యకారశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం కోటబొమ్మాళిలో శ్రీకాకుళం ఆర్టీసీ 1, 2 డిపోలకు చెందిన బస్సులు శ్రీకాకుళం నుంచి విశాఖపట్నంకు రెండు బస్సులు, శ్రీకాకుళం నుంచి విజయవాడకు రెండు బస్సులను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఆనంతరం ఆయన డిపో మెనేజర్లతో మాట్లాడుతూ కోటబొమ్మాళి ఊర్లో నుంచి విశాఖపట్నంకు గతంలో ఒక ఎక్స్ ప్రెస్ సర్వీస్ నడిసేదని, దానిని నిలిపి వేయటం వల్ల చుట్టుపక్కల గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకోసం ఆ సర్వీసులు పునరుద్ధరించాలని, అలాగే మరికొన్ని గ్రామాల పేర్లు వివరించి ఆ సర్వీసులు పునరుద్ధరించాలని అచ్చెన్నా యుడు తెలిపారు. ఈ కార్యక్ర మంలో శ్రీకాకుళం ఒకటో డిపో మేనేజర్ కె.ఆర్.ఎస్.శర్మ, 2డిపో మేనేజర్ పీవీఎన్ కె రాజు, టెక్కలి డిపో మెనేజర్ ఆర్. శ్రీనివాసరావు, స్థానిక నేతలు బోయిన గోవిందరాజులు, బోయిన రవి ఎప్, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామక్రిష్ణ, కర్రి అప్పారావు, తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిని మోడల్ అసుపత్రిగా తీర్చుదిద్దుతా

## 30 పడకలను 50 పడకలుగా మార్చుతా - సిబ్బంది ప్రవేటు అసుపత్రికి దీటుగా పనిచేయాలి

## -మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, ఆగస్టు మేజర్ న్యూస్:** కోటబొమ్మాళి 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మోడల్ అసుపత్రిగా తీర్చుదిద్దుతానని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్యకారశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.దీనిలో భాగంగానే 30 పడకలను 50 పడకలుగా మార్చేందుకు చర్యలు చేపడతానని బుధవారం స్థానిక ప్రభుత్వ అసుప్రతిని అకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అసుపత్రి పరిసరాలను సక్కదిద్ది పరిశుభ్రం చేయాలని, గోడలకు పేపర్లు అంటించకుండా చర్యలు చేపట్టాలని, ఒక నోటీస్ బోర్డును ప్రత్యేకంగా పెట్టుకోవాలని తెలిపారు. అలాగే ఇన్ పేషెట్లుకు, అలాగే రోగులతో సహాయంగా వచ్చిన వారికి భోజన సౌకర్యాం కల్పించేందుకు ఎదో ఒక హొటలకు కాంట్రాక్ట్ ఇవ్వాలని ఆయన సూచించారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న జనరల్ సర్జన్, గ్రేడ్ వన్ పార్మసిట్ ఆఫీస్ సబార్డినేట్, ఎన్స్పోఎస్ సర్జన్, ఎలక్ట్రిషన్, పోస్టులు భర్తీకి హామీ ఇచ్చారు. పోస్టు మార్గం గదికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, మరుగుదొడ్లు మెరుగు పరచాలని, అన్ని గదులలో ఫ్యాన్లు సక్రంగా తిరిగేలా చూడాలని ఆయన తెలిపారు. సిబ్బంది తమ విధులు సమయపాలనతో నిర్వహించాలని, ఆసుపతిని ప్రైవేటు అసుపత్రికి దీటుగా తీర్చిదిద్దాలన్నారు. మరో వారం రోజుల్లో ఆసుపత్రికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సిబ్బంది అందుబాటులో ఉంటూ తమ పనితీరును మెరుగుపర్చుకోవాలని ఆయన సూచించారు. విధి నిర్వాహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎవ్వరికి చెప్పకుండా అకస్మికంగా ఆసుపత్రికి పరిశీలనకు వస్తుంటానని. అందుబాటులో లేని వారిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం డీసీహెచ్ఎస్ నూర్తి కళ్యాణబాబు, ఆసుపత్రి సూపరెండెంట్ పొన్నాడ గణేష్, రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీ తర్రరామ క్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, దేశం నాయకులు పూజారి శ్కెలజ, కర్రి అప్పారావు, సాసుమంతు అనందరావు, దేవాది సింహాద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు అక్రమను నిరోధించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన

### జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ గిరుడా అప్పలస్వామి



**రామభద్రపురం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు గత కునేళ్లుగా అక్రమం జరుగుతున్న రెవిన్యూ అధికారులు పట్టించుకోకపోవడం దారు ణమని జనసేన బొబ్బిలి నియోజకవ ర్గం ఇన్నిసార్లు గిరిడి అప్పలస్వామి ఆరోపించారు ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు అయితే జాతీయ రహదారి పక్కనే స్టేట్ బ్యాంక్ అనుకుని ఉన్న సుమారు 18 సెంట్లు భూమిని కొంతమంది కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని సదరు భూములు జెసిబి తో సదును కూడా చేస్తున్నారని తెలిపారు ఇక్కడ భూమి రేటు విపరీతంగా ఉండడంతో అక్రమార్కులు ఈ ప్రభుత్వ భూమిపై కన్నేసి కబ్జా చేసి అమ్మకానికి పెట్టుకుంటున్నారని గతంలో కూడా మండల కేంద్రంలో అంత భూమి అ అక్రమాలకు గురైందని తెలిపారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడే భవనాలు నిర్మించాలని కోరారు దీనిపై ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించకపోతే జనసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు అనంతరం మండల రెవెన్యూ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు ఈ భూములు అక్రమాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ మాధవకు వినతపత్రం జనసేన నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగాన్ని దర్శించిన మాజీ ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసులు నాయుడు



**సారవకోట, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:**ప్రముఖ పుణ్య క్షేత్రం దక్షిణ కాశీగా పిలవ బడుతున్న శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం శ్రీముఖలింగం క్షేత్రాన్ని బుధవారం సాయంత్రం ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసులనాయుడు దర్శించారు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎన్నికల ప్రచారాన్ని అక్కడే ప్రారంభించారు ఆయనతో పి ఆర్ టి యు జిల్లా మండల అధ్యక్షులు ఇప్పిలి వేణుగోపాలరావు చల్ల దుర్గాప్రసాద్ స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు ఆయనకు సన్మానించారు

# తూతూ మంత్రంగా డెంగ్యూ పై విచారణ

## నీలమ్మ కుటుంబ సభ్యులను కలవని జిల్లా వైద్యాధికారులు

### - దళిత కాలనీలపై కన్నెత్తి చూడని అధికారులు





**కోటబొమ్మాళి, ఆగస్టు 14 మేజర్ న్యూస్:** కోటబొమ్మాళి మండలం నిమ్మాడ ఎస్సీ కాలనీకి చెందిన కొంచాడ నీలమ్మను మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఆమె డెంగ్యూ లక్షణాలతో మృతి చెందడంతో కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా వైద్యాధికారులకు ఆదేశాలు జారీ చేయగా, వైద్య అధికారులు తూతూ మంత్రంగా విచారణ చేపట్టారు. రాష్ట్ర మంత్రి స్వగ్రామంలోనే ఇలా ఉంటే మిగతా గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో అని పలువురు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. అలాగే మండల వైద్యాధికారులు, ఈ ఓ పి ఆర్ డి నీలమ్మ కుటుంబ సభ్యులను కలవగా నీలమ్మ తండ్రి హరి మాట్లాడుతూ మా పాప పారిశుద్ధ్య లోపం వల్ల అనారోగ్యానికి గురై, మరణించిందని మీకు చేతనైతే డ్రైనేజీలు బాగు చేయాలని, సకాలంలో శానిటైజేషన్ చేయాలని ఆవేదన వ్యక్తం చేయగా, అధికారులు ముఖం చాటేసి వెనుతిరిగారు. ఎంత కాలంగా ఒక్క పాపను ఉన్నత చదువులు చదివించి ఉద్యోగం సంపాదించి మమ్మల్ని ఉద్ధరిస్తాదని అనుకున్నాం కానీ ఇలా అభ్యంతరంగా డెంగ్యూ బారిన పడి చనిపోతుందని అనుకోలేదని వ్యవసాయ కూలీ చేసుకునే మాకు దిక్కేదని గుండెలవిసేలా చేయాలా ఏడ్చారు. ప్రభుత్వ అధికారులు కానీ, పాలకులు గాని ఇప్పటికీ ఎటువంటి భరోసా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## 'రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు'



**టెక్కలి, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** మండలం పరుశురాంపురం జంక్షన్ సమీప జాతీయ రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా వచ్చిన ఓ ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీకొని బోల్తా పడింది.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు తలకు తీవ్ర గాయాల య్యాయి. ఈ విషయం తెలుసు కున్న 1033 నేషనల్ హైవే అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## సహారా ఖాతాదారులకు పూర్తి డిపాజిట్ సొమ్ము చెల్లించాలని కోరుతూ ర్యాలీ



**బొబ్బిలి, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** సహారా ఖాతాదారులకు డిపాజిట్ సొమ్ము చెల్లిస్తామని చెప్పినప్పటికీ ఖాతాదారులు రావడం లేదని పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ అనడం అన్యాయమని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, సహారా బాధితుల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ బి.లక్ష్మిదాసు, సీపీఎం జిల్లా నాయకులు ఎస్.గోపాలం అన్నారు. ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బుధవారం పట్టణంలోని సహారా ఏజెంట్లు, ఖాతాదారులు ర్యాలీ చేసి చర్చి సెంటర్లో మానవహారం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సహారా ఖాతాదారుల డిపాజిట్ సొమ్ము చెల్లించాలని కొన్నేళ్ల నుంచి పోరాటం చేస్తే డిపాజిట్ సొమ్ము చెల్లించకుండా కేంద్ర ప్రభుత్వం సహారా యాజమాన్యానికి కొమ్ము కాస్తుందన్నారు. ప్రజలను, సహారా ఖాతాదారులను పక్కదారి పట్టించేందుకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో తప్పుడు ప్రకటన చేసిందన్నారు. డిపాజిట్ సొమ్ము చెల్లిస్తామని చెప్పినప్పటికీ ఖాతాదారులు ముందుకు రావడం లేదని అనడం సరికాదన్నారు. డబ్బులు ఇస్తామంటే ఎందుకు ముందుకు రామని ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి ఖాతాదారులకు డిపాజిట్ సొమ్ము చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో సహారా బాధితుల పోరాట కమిటీ సభ్యులు కెఎల్ నాయుడు, ఏజెంట్లు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతి బా పూలె పాఠశాలలో హర్గర్ తిరంగా



**లక్కవరపుకోట, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** మండలము లోని జమ్మదేవిపేట గ్రామ కేంద్రంగా పని చేస్తున్న మహాత్మా జ్యోతి బా పూలే బి సి బాలికల పాఠశాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు హోర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎచ్ ఎం యూ విజయకుమార్ తెలిపారు 78 వ స్వాతంత్ర్య దినోత్సవాని పురస్కరించుకుని ప్రభుత్వము ఈ కార్యక్రమాన్ని నిర్వహిచింది అని ఆయనతెలిపారు

## ఎంపీడీఓగా చంద్రకుమారి బాధ్యతలు



**మెలియాపుట్టి, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి ఎంపీడీఓగా పి .చంద్ర కుమారి బుధవారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో విజయనగరం జిల్లాకు బదిలీపై వెళ్లిన ఆమె తాజాగా ఎంపీడీఓలకు కేటాయించిన స్థానాల్లో మెలియాపుట్టి లో బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు బుధవారం కార్యాలయ సిబ్బంది, పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆమెను మర్యాదపూర్వకంగా బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇక్కడ పని చేసిన ఎంపీడీవో జి .భాస్కరరావు విజయనగరం జిల్లాకు బదిలీపై వెళ్లా రు. ఆయనకు మెలియాపుట్టి లో అధికారులు ఘనంగా సన్మానం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన పాతపట్నం సివిల్ జడ్జ్ రోషిని



**సారవకోట, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** శ్రీకాకుళం జిల్లా సారవకోట కేజీబీవీ పాఠశాలను బుధవారం పాతపట్నం జూని యర్ సివిల్ జడ్జి ఎం రోషిని ఆకస్మికి తనిఖీ నిర్వహించారు ఇక్కడ స్థితిగతులను మెనూ యొక్క అమలు తీరును పరిశీలిం చారు ఉదయం బాలికల కోసం తయారు చేసిన కిచిడిని స్వయంగా ఆమె స్వీకరిం చారు పాఠశాలలో నిల్వలు ఉన్న కూరగాయలను ఇతర సామాగ్రిని పరిశీలించి సంతృప్తి వ్రతపరిచారు ఆమెతోపాటు ప్రిన్సిపాల్ అరుణ్ నాయుడు సిబ్బంది పాల్గొన్నారు

## త్రివర్ణ పతాకం రంగులో మెరిసిపోతున్న నరసన్నపేట మేజర్ పంచాయతీ కార్యాలయం



## శిక్షణ తరగతులకు సర్పంచులు డుమ్మా



**రామభద్రపురం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో గత మూడు రోజులుగా గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ తరగతులకు బుధవారం ముగింపు రోజు సందర్భంగా సర్పంచులు డుమ్మా కొట్టారు మండలంలో 22 గ్రామపంచా యతీలు ఒక సర్పంచ్ కూడా శిక్షణకు హాజరు కాకపోవడం విశేషం గ్రామపంచాయతీలో వివిధ అభివృద్ధి పనులు నిధులు వినియోగం బాధ్యతలు అంశాలపైసున్నంగా సర్పంచ్లకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేసింది ఉదయం 12 గంటలకు అధికారులు కూడా హాజరు కాలేదు ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో చేపట్టిన ఇటువంటి కార్యక్రమాలకు హాజరు కాక పోతే సామాన్య ప్రజలుఏవిధంగా అర్థం చేసుకుంటారని పలువురు ప్రశ్నిస్తున్నారు దీనిపై మండల అధికారులను వివరణ కోరేఎందుకు ప్రయత్నించగా వారు అందుబాటులో లేరు